


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** ఏప్రిల్ 13, 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:పంచమి సా4.15 వరకువారం:శనివారం (స్థిరవాసరే) నక్షత్రం:మృగశిర తె4.50 వరకుయోగం:సౌభాగ్యం ఉ5.59 వరకుతదుపరి శోభన తె4.27 వరకుకరణం:బాలువ సా4.15 వరకు తదుపరి కౌలువ తె4.01 వరకువర్జ్యం:ఉ10.25 - 12.01దుర్ముహూర్తము:ఉ5.49 - 7.27అమృతకాలం:రా8.01 - 9.37రాహుకాలం:ఉ9.00 - 10.30యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి :08 సంచిక :190 వైఎస్ఆర్/కడప శనివారం 13 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 190 YSR/KADAPA Saturday, 13 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## ఆ వీడియో పెట్టి రెచ్చగొడతారా.. తేజస్వి ఫిష్ మీల్‌పై మోదీ ఫైర్



దిల్లీ: ఏప్రిల్ 12 (తరణం బ్యూరో) ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు.తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతన వాదని', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆటపట్టిస్తారు" అని విమర్శించారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాని.. ఉదంపుర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు.అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరుకావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. "రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలనుకుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు.. మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు పెద్దపెద్ద బంగ్లాల్లో ఉంటారు. కానీ రామ్‌లల్లా టెంట్ మార్చే విషయానికి కొచ్చేసరికి వెనుదిరిగారు" అని దుయ్యబట్టారు.ఆ రోజు ఎంతో దూరంలో లేదు: మోదీత్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ రోజు ఎంతో దూరంలోలేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చని వెల్లడించారు. "నన్ను నమ్మండి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను" అని వెల్లడించారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు.

## త్వరలో దిల్లీలో రాష్ట్రపతి పాలన..!

### ఆతిశీ సంచలన ఆరోపణలు



దిల్లీ: ఏప్రిల్ 12 (తరణం బ్యూరో)ఆప్ నేతలు మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు భాజపా యత్నిస్తోందని వ్యాఖ్యానించారు.అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని దిల్లీ మంత్రి ఆతిఆందోళన వ్యక్తం చేశారు. "ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. ఎందుకంటే దిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ.. అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ని పదవి నుంచి తొలగించారు" అని ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. "ఆ పార్టీ ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతుంది" అని ఎద్దేవా చేసింది. ఇదిలా ఉంటే.. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా.. సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది.

## పవన్ హెలికాప్టర్ ప్రయాణాన్ని అడ్డుకునేందుకు కుట్ర..

### . నిప్పులు చెరిగిన చంద్రబాబు



రాజమహేంద్రవరం: 'ఏప్రిల్ 12 (తరణం బ్యూరో)తెదేపా, జనసేన కలిసి ప్రజల్లోకి వెళ్తుంటే జగన్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేస్తున్నారు.ఆఖరుకు పిరికితనంతో పవన్ కల్యాణ్ హెలికాప్టర్‌నూ అడ్డుకునేందుకు కుట్ర పన్నారు' అని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. గురువారం అంబాజీపేట, అమలాపురంలో సభలకు రాజమహేంద్రవరం నుంచి పవన్ కల్యాణ్ హెలికాప్టర్‌లో రాకుండా సాంకేతిక కారణాలు చూపుతూ అడ్డుకునేందుకు కుట్ర చేశారని మండిపడ్డారు. 'చివరకు నేను నా హెలికాప్టర్‌ను పవన్ కోసం పంపాను. అధికారులూ.. మీరంతా ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో పని చేస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని చంద్రబాబు అన్నారు.పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి అంబాజీపేట సభకు వెళ్లాల్సి ఉంది. అయితే అయన హెలికాప్టర్‌తో వచ్చిన కో పైలెట్‌కు విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ తీసుకెళ్లేందుకు అనుమతి (ఎయిర్‌పోర్టు ఎంట్రీ పర్మిట్) లేదనే కారణంతో ఆపేశారు. అప్పటికే అంబాజీపేటలో వేచి ఉన్న చంద్రబాబుకు ఈ సమాచారం తెలియడంతో రాజమహేంద్రవరంలోనే ఉన్న తన హెలికాప్టర్‌కు చెందిన కోపైట్కలెట్ సాయంతో పవన్ దాదాపు గంట అనంతరం సాయంత్రం 5.20 గంటలకు బయలుదేరి కోనసీమ చేరుకున్నారు. పవన్ హెలికాప్టర్ కోపైలెట్‌కు బేగంపేటలో ఇచ్చినట్లే తాత్కాలిక పాస్ ఇవ్వమని కోరినా.. నిబంధనలు ప్రకారం సాధ్యం కాదనే సమాధానం వచ్చిందని చెబుతున్నారు. బేగంపేటలో లేని ఇబ్బంది, రాజమహేంద్రవరంలో ఎందుకొచ్చిందన్న ప్రశ్నకు సమాధానం కరవైంది. ఇదంతా రాజకీయ దురుద్దేశంతోనే చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై రాజమహేంద్రవరం విమానాశ్రయ ఏపీడీ జ్ఞానేశ్వర్‌ను వివరణ కోరగా, కోపైలెట్‌కు ఎయిర్‌పోర్టు ఎంట్రీ పర్మిట్ లేనందున, సెక్యూరిటీ కారణాలతో అభ్యంతరం తెలిపామన్నారు.అంబాజీపేటలో ప్రజాగళం సభకు వచ్చిన చంద్రబాబును కోడికత్తి కేసు బాధితుడు జనిపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో వచ్చి హెలిప్యాడ్ వద్ద కలిశారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## మూడో దశ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



ఢిల్లీ, ఏప్రిల్ 12 (తరణం బ్యూరో): లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల మూడో దశకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. 12 రాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో మే 7న జరగనున్న మూడో దశ లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రపతి తరపున ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ప్రక్రియ ప్రారంభమైంది.ఈ దశలో నామినేషన్ల దాఖలుకు ఏప్రిల్ 19 చివరి తేదీ.అలాగే మధ్యప్రదేశ్‌లోని బేతుల్ నియోజకవర్గంలో వాయిదా పడిన ఎన్నికల కోసం విడిగా మరొక నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపింది. బేతుల్ నియోజకవర్గంలో రెండో దశలో ఏప్రిల్ 26న పోలింగ్ జరగాల్సి ఉండగా ఇక్కడ బీఎ□స్పీ అభ్యర్థి మరణంతో ఎన్నికలు వాయిదా వేశారు. గుర్తింపు పొందిన జాతీయ లేదా రాష్ట్ర పార్టీ అభ్యర్థి ఎన్నికలకు ముందు మరణిస్తే ఆ పార్టీ తాజా అభ్యర్థిని గుర్తించి రంగంలోకి దింపేందు కోసం ఎన్నికలను వాయిదా వేస్తారు. మూడవ దశలో అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ, గోవా, గుజరాత్, జమ్మూ కశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## వీరి బాధలు ఎవరికీ పట్టట్లేవు

### రైతులు, నిరుద్యోగులనుద్దేశించి రాహుల్ వ్యాఖ్య



జైపూర్: ఏప్రిల్ 12 (తరణం బ్యూరో) తమను కష్టాల నుంచి గట్టెక్కించాలని రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు ఎంత మొత్తుకున్నా బాధలను మోదీ సర్కార్ పట్టించుకోవట్లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.గురువారం రాజస్థాన్‌లోని బికనీర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అనూప్‌గఢ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. " తమ పంటల కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కు చట్టబద్ధత కల్పించాలని రైతులు డిమాండ్‌చేస్తున్నారు. ఉపాధి కల్పించాలని నిరుద్యోగ యువత విన్నపాలు చేస్తోంది.నిత్యా వసరాల ధరల నుంచి ఉపశ మనం కల్పించాలని మహి ళలు వేడుకుంటున్నా వీళ్ల గోడు ఎవరికీ పట్టదు" అని రాహుల్ అన్నారు. " వెనుకబడిన వర్గా లు, దళితులు, గిరిజనులు, జనరల్ కేటగిరీలో ఉన్న పేదల అభ్యున్నతి కోసమే ఈ ఎన్నికలు. నిరుద్యోగమే దేశంలో అతిపెద్ద సమస్య. ద్రవ్యోల్బణం రెండో సమస్య.దేశంలో 90 శాతం మంది ఇవే చెబుతారు. కానీ ఒకవేళ కేంద్రంలో బీజేపీ చెప్పుచేతల్లో ఉన్న జాతీయమీడియాను ఫాలో అయితే మాత్రం మనకు అంబానీ కుమారుల పెళ్లివేడుకే దేశంలో అతిపెద్ద చర్చనీయాంశంగా కనిపిస్తుంది. మోదీ ఓసారి సాగరగర్భంలోకి వెళ్తారు, మరోసారి గస్తీవిమానంలో చక్కర్లు కొడతారు, మరోసారి డప్పు వాయిస్తూ కనిపిస్తారు, ఇంకోసారి సభలో మొబైల్ ఫ్లాష్‌లైట్లు వెలిగించాలని పిలుపునిస్తూ కనిపిస్తారు. జాతీయ మీడియాలో 24 గంటలూ మోదీ ముఖమే దర్శనమిస్తుంది" అని ఎద్దేవాచేశారు.

## ఈడీ కేసుల్లో 3 శాతమే రాజకీయ నాయకులవి: ప్రధాని మోదీ



దిల్లీ: ఏప్రిల్ 12 (తరణం బ్యూరో)లోక్‌సభలో భాజపా వరుసగా రెండు సార్లు సాధించిన మెజార్టీని తమ ప్రభుత్వం ఈ దేశాభివృద్ధి కోసమే ఉపయోగించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.కానీ, అంతకుముందు కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) మాత్రం దశాబ్దాల పాటు తమకున్న మెజార్టీతో ఓ కుటుంబాన్ని బలోపేతం చేసిందని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రతిపక్షాలకు కూడా తెలుసని ఎద్దేవా చేశారు.ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందన్న విపక్షాల ఆరోపణలకు గట్టిగా బదులిచ్చారు. "అవినీతిపరులపై కఠిన చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనూ మా చర్యలు కొనసాగుతున్నాయి. కేవలం రాజకీయ నాయకులనే దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని కొందరు కావాలనే తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈడీ (%జుణ%) దర్యాప్తు చేస్తున్న అవినీతి కేసుల్లో కేవలం 3శాతం వాటికే రాజకీయాలతో సంబంధముంది. మిగతా 97శాతం అవినీతి అధికారులు, నేరగాళ్లకు సంబంధించినవే" అని మోదీ వెల్లడించారు.2014లో తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి నిర్మూలనకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాల్లో ఇంటర్వ్యూలను రద్దు చేయడం, లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందేలా నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకురావడం దానిలో భాగమేనని గుర్తుచేశారు. ఈ చర్యలతో గత పదేళ్లలో దాదాపు 10 కోట్ల మంది నకిలీ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. దీంతో రూ.22.75లక్షల కోట్లను తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడినట్లు తెలిపారు.2014 ముందు ఈడీ అటాచ్ చేసుకున్న ఆస్తులు విలువ రూ.25వేల కోట్లుగా ఉండగా.. గత పదేళ్లలో ఆ మొత్తం రూ.లక్ష కోట్లకు పెరిగిందని మోదీ వెల్లడించారు. "పోలింగ్ ప్రారంభం కాకముందు నుంచే చాలా మంది ఈవీఎంలపై నిందలు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విపక్షాలకూ తెలుసు. అందుకే చాలా మంది ప్రతిపక్ష నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు" అని మోదీ విమర్శలు గుప్పించారు.

13.04_Thur-Tharanam 1-8.qxd 4/12/2024 7:46 PM Page 2



# నిర్మాణం పూర్తి చేసుకున్న శ్రీ నూకంబిక దేవాలయం




(అనకాపల్లి.ఏప్రియల్12, తరణం ప్రతినిధి)మునగపాక మండలం లో "సమరసతా సేవా ఫౌండేషన్"ఆధ్వర్యంలో "తిరుమల తిరుపతి దేవస్థానం" శ్రీవాణి ట్రస్టు ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న తిమ్మరాజుపేట ఎస్సీ కాలనీలో శ్రీ నూకంబిక అమ్మవారి దేవాలయ నిర్మాణం పూర్తి కావస్తోంది,తేది 26.04.2024 శుక్రవారం ఉదయం గం"11-27ని" కు కలశ ప్రతిష్ట ఆలయం ప్రారంభోత్సవం జరుగుకుంది అనియలమంచిలి ఖండ ధర్మ ప్రచారకు కొల్లి అప్పారావు అన్నారు.కమిటీ సభ్యులు తో శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు.నర్శీపట్నంలో జరిగే బాలవికాస కేంద్రాల వార్షికోత్సవానికి పిల్లను సిద్ధం చేసి తల్లిదండ్రులు తో సహా హాజరుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఖండ ధర్మ ప్రచారకులు గిన్నే వీరమహేశ్వరరావు, వెంకటప్పారావు,అర్చకులు ముప్పిడి ఈశ్వరరావు, సత్తిబాబు,కుమారస్వామి పాల్గొన్నారు.

# ఘణంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు.

## పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన నేతలు. ఆటో కార్మికులు సంక్షేమానికి లక్ష రూపాయలు చెక్కు వితరణ. బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ యాదవ్.





మదనపల్లి ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలులను ఘణంగా నిర్వహించారు. గురువారం స్థానిక నీరుగట్టు వారి పల్లె లో గల టొమోటో మార్కెట్ యార్డ్ ఎదుట ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి అయన జయంతి ని పురస్కరించుకొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బోడెం రాజశేఖర్ యాదవ్ అధ్యక్షతన శ్రీచందు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రజా సంఘాలు, కుల సంఘాలు నాయకులు వైవీ శేఖర్ నాయుడు, నాగినేని గోవిందు, చిన్నరెడ్డెప్ప, అమానుల్లా, నారాయణ స్వామి, రామకృష్ణ, గురు మూర్తి, సతీష్, చిన్న రెడ్డెప్ప, బహుజన సేన శ్రీచందు, నాగరాజ, చెన్న కేశవులు, బాబు రాజేంద్ర ప్రసాద్ రాయల్, రేగడి ప్రసాద్ కుమార్, సుబ్రహ్మణ్యం, లక్ష్మి, నాగేంద్ర కుమార్ మరియు బిసి నాయకులు రామలింగయ్య, ఏ రెడ్డెప్ప, అన్వర్ బాషా, గిరి, శంకర్, గురుమూర్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ ఎదుట పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి సహకరించిన ఆటో కార్మికులకు ధన్యవాదములు చెప్పారు. అలాగే ఆటో కార్మికుల సంక్షేమానికి బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లక్ష రూపాయలు చెక్కును బోడెం రాజశేఖర్ విరాళంగా అందజేశారు. మహాత్మ పూలే ఆశయాలను కొనసాగిస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రకటించారు. మదనపల్లి లో మహాత్మా పూలే విగ్రహం ఏర్పాటు చేయడాని ఏడు సంవత్సరాల సమయం పట్టిందన్నారు. ఇందులో ఎక్కడ లోపం ఉందో అందరు మననం చేసుకోవాల్సి ఉందన్నారు. మహాత్మా జయంతి రోజు ను ఘనంగా జరుపు కోవడానికి కుల సంఘాలు, ప్రజాసంఘాల నేతలు సమన్వయంతో కలిసి ఏకతాటిపైకి రావడం హర్షించదగ్గ విషయమని కితాబు ఇచ్చారు. ఇదే స్ఫూర్తి తో మున్ముందు ముందు వెళ్ళదామని పిలుపునిచ్చారు. తనని విశ్వసించి మార్కెట్ యార్డ్ ఎదుట విగ్రహం ఏర్పాటు చేయడానికి అడ్డం చెప్పకుండా సహకరించిన ఆటో కార్మికులకు ఋణ పడి ఉంటానని ప్రకటించారు. ఎప్పటికి వారి అభివృద్ధి కి తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో కుల మరియు ప్రజా సంఘాలు, బిసిహెచ్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేసి యుద్ధానికి సిద్ధం అంటున్న పెత్తందారి జగన్ రెడ్డి: కొణతాల వెంకటరావు




(అనకాపల్లి.ఏప్రియల్12, తరణం ప్రతినిధి)మహిళలను జగన్ రెడ్డి ద్రోహం, మోస చేస్తున్నారని,ఇన్నాళ్లు అక్కచెల్లెమ్మలంటూ ఉదర గొట్టిన జగన్ రెడ్డి వారికి చేయూత పథకం కింద ఇచ్చే ఆర్థికసాయాన్ని ఎగ్గొట్టి ఎత్తుగడ వేసి ఈ ఏడాది మార్చి 7వ తేదీన బటన్ నొక్కి కార్యక్రమం చేసినప్పటికీ నిధులు మహిళలు ఖాతాల్లో పడలేదని మోసపూరిత మాటలతో నమ్మించి మోసం చెయ్యడం జగన్ రెడ్డికి అలవాటేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై ఘాటుగా విమర్శలు చేశారు. చేయూత పథకం కింద ఒక్కొక్క మహిళకు 18,500 చొప్పున 26.98 లక్షల మందికి 5060 కోట్లు చెల్లించవలసి ఉండగా మార్చి 7వ తేదీన చేయూత పథకానికి బట్టన్ నొక్కిన మహిళా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు పడలేదని వెంకటరావు ఏద్దేవా చేశారు. తెలుగు మహిళా మాజీ పట్టణ శాఖ అధ్యక్షురాలు మాజీ చైర్మన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కోట్ని ఉమా మహేశ్వరి మాట్లాడుతూ చేయూత పథకం లబ్ధిదారులకు నగదును గత సంవత్సరం సెప్టెంబర్ లోనే విడుదల చేయనున్నట్లు 2023-24 సంక్షేమ క్యాలెండర్ లో ప్రకటించారని తరువాత ఎన్నికల ప్రచారానికి పనికొస్తుందని 2024 ఫిబ్రవరిలో ఇస్తామని క్షేత్రస్థాయిలో వాలంటీర్లు ద్వారా ప్రచారం చేశారని ఫిబ్రవరి 5వ తేదీన విడుదల చేస్తామని, ఆ తరువాత 16వ తేదీకి, మరల 21వ తేదీకి తరువాత 26 కి ఇలా వాయిదాల మీద వాయిదాలు వేశారని, చివరికి మార్చి 7 తేదీన అనంతపురం సభలో జగన్ రెడ్డి బట్టన్ నొక్కిన మహిళల ఖాతాల్లో ఒక రూపాయి పడలేదని ఓట్లు కోసం నమ్మించి మోసం చేయడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని మధ్య నిషేధం దశలు వారీగా చేస్తామని 2019 ఎన్నికలకు ముందు ప్రచారం చేసి మాట తప్పి మడం తిప్పి 35 మంది చావుకి కారణమై మహిళలు మాంగల్యాలతో చెలగాటమాడారని జగన్ రెడ్డి పై ఉమా విరుచుకుపడ్డారు. పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ఆసరా పథకంలో కూడా చివర విడత చెల్లించవలసిన వాయిదాలు అనకాపల్లి పట్నంలో 1440 గ్రూపులు ఉన్నప్పటికీ స్వల్ప సంఖ్యలో కొన్ని గ్రూపులకి మాత్రమే ఆసరా చివర విడత సొమ్ములను వేసి తక్కిన గ్రూపులకు అన్యాయం చేశారని ఇది మహిళలను మోసం చేయడం కాదా అనే జగన్ రెడ్డిని ప్రశ్నించారు.వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి మహిళ ఓటర్లు చుక్కలు చూపించడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు ఉమా జగన్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్రం తో పాటు కేంద్రం లోను ఎన్డిఏ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే అభివృద్ధి పరుగులు తీస్తుంది.

## టిడిపి బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు, రాష్ట్ర రజక సంఘాలు ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.






మదనపల్లి ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ):మదనపల్లి నియోజకవర్గం నిమ్మన పల్లి మండలం రెడ్డివారి పల్లి పంచాయతీ దివిటి వారి పల్లి నందు రజక సంఘం నాయకులతో మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర రజక సంఘాలు ఉపాధ్యక్షులు ముసలి కుంట నాగయ్య సమావేశ మైయ్యారు. గురువారం రాత్రి రజక సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి, రజక సంఘం నాయకులు గోపాల్ తదితరులు తో కలసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 25 కుటుంబాల తెలుగుదేశం పార్టీ కి మద్దతు ను ప్రక టించాయి. మదనపల్లి ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.రామసముద్రం మండలం తంసానోళ్ల పల్లి, నారే వారి పల్లి, జైహో బీసీ కార్య క్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముసలి కుంట నాగయ్య మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు సైకిల్ గుర్తు కు , రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కి పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తేనే బీసీలకు బలం పెరుగు తుందని తద్వారా అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రం అధిక నిధులు రాబట్టి అభివృద్ధిలో అగ్ర పదాన నిలపడానికి ఎన్డీఏతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని వివరించారు.ప్రజా హితం కోరే నాయకులు లను గెలిపించు కొని ఎన్డిఏ ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చుకొంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గా చంద్రబాబు నాయుడు ను, కేంద్రం లో ప్రధాన మంత్రి గా నరేంద్ర మోదీ అధికారం చేపట్టి రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టు లు పూర్తి చేయడమే కాకుండా మదనపల్లి జిల్లా కళ సకారం అవుతుందని వెల్లడించారు. కావున ప్రజల కోసం పనిచేసే నాయకులకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రెడ్డప్ప, మునిరత్న, నాగరాజు, గోపాల్, హరిబాబు బీసీ నాయకులు చందు, పెద్ద అమరప్ప, చిన్న అమరప్ప, చెన్ను నాగరాజ, హరి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారికి విశేష పూజలు..



నెల్లూరు ఏప్రిల్ 12(తరణం బ్యూరో )సైదాపురంలో వెలసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన రాహుకాల పూజల్లో మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా రామసాగరం మాజీ సర్పంచి సుబ్రమణ్యం నాయుడు, వెంకటేశ్వర్లు, శిరీషా నాయుడు వ్యవహరించారు.

# ఎక్కడైనా కోడ్ ఉల్లంఘిస్తే కట్టిన కఠిన చర్యలు...

## కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన కామాండ్ కంట్రోల్ ను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా. కలెక్టర్,ఎస్పీ, తదితరులు






నెల్లూరు ఏప్రిల్ 12(తరణం బ్యూరో)ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో కోడ్ ఉల్లంఘనలు,సీజర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు.నెల్లూరు కార్పోరేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ హరి నారాయణన్, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తదితరులతో సీఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు.త్వరలో ఎన్నికలు జరగనున్న నేపద్యంలో నెల్లూరు కార్పోరేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సందర్శించారు. అనంతరం కలెక్టర్ హరినారాయణన్,ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ లతో పాటు నెల్లూరు,కోవూరు,నెల్లూరు గ్రామీణం నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్,సేదు మాధవన్,మాలోల, ఇతర అధికారులతో సీఈవో ముఖేష్ కుమార్ మీనా ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియలో భాగంగా మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను పక్కాగా అమలు చేయాలని సూచించారు.ఎక్కడైనా కోడ్ ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో మద్యం విక్రయాలు,గోదాముల్లో మద్యం నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచి సీజర్లను పెంచాలని ఆయన అధికారులకు వివరించారు.అనంతరం అధికారులు కూడా మాట్లాడారు.ఈ సమీక్షా సమావేశంలో ఏ.ఎస్పీ సౌజన్య,నోడల్ అధికారులు శర్మద, ప్రసాద్ రావు,సదారావు,బాపిరెడ్డి,సాలెం రాజు, చందర్,అనిత,పద్మాదేవి,పీవీజే రామారావు,సురేష్ కుమార్,శ్రీనివాసులు,వెంకటరావు,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

13.04_Thur-Tharanam 1-8.qxd 4/12/2024 7:46 PM Page 3



# షాజహాన్ బాషాకు అఖండ స్వాగతం పలికిన వేంపల్లి ప్రజలు.

## అవకాశం ఇస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని వెల్లడి.



మదనపల్లె ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రోజురోజుకు ప్రచారం ఊపొందుకొంటోంది. ఎన్నికల ప్రచారంలో మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ప్రజల ఆధరాభిమానాలు తో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి వేంపల్లి పంచాయతీలో జరిగిన ప్రచారానికి పంచాయతీ ప్రజలు నిరాజనాలు పలికారు. నాయకుడు రాగానే పూలవర్షం కురిపిస్తు అభిమానాన్ని చాట్టుకొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వేంపల్లి పంచాయతీ ప్రజలతొ విడదీయరాని అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు వేంపల్లి పంచాయతీని అన్నివిధాల అభివృద్ధి చేశానన్నారు. మరోసారి తనకు అవకాశం కల్పిస్తే పంచాయతీ ని ఆదర్శం గా మారుస్తానని హామీ ఇచ్చారు. వేంపల్లి పంచాయతీ ప్రజలు తనపైన చూపిన అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ప్రజల రుణం తీర్చుకునే అవకాశం లభించిందని,అది భగవంతుడు దయ,ప్రజల ఆశీస్సులతో సాకార మవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యాల గిరి దొరస్వామి నాయుడు, ముంబై దుర్గ, జీవి నాయుడు , చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం.

## నామినేషన్ల ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి..
## ప్రచారాల్లో వ్యక్తిగత విమర్శలు చేయొద్దు..
## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు, ఏప్రిల్ 12(తరణం బ్యూరో )ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ హరినారాయణన్ చెప్పారు. శుక్రవారం ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీకి సంబంధిత ఆర్వో కార్యాలయం, లోక్‌సభకు కలెక్టరేట్‌లో ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 లోపు వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, 100 మీటర్ల దాటితే మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. ఇప్పుడు తీసుకున్న వాహనాలకు అనుమతులన్నీ ఈనెల 17 సాయంత్రంతో ముగుస్తాయని, 18 నుంచి పార్టీ అధ్యక్షుడికి మాత్రమే ఒక వాహనానికి అనుమతి వుంటుందన్నారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలకు నూతన నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. నామినేషన్‌లో ఎటువంటి ఖాళీలు వుండకూడదన్నారు. ఫామ్‌పత్రాలను ఇంకుతో మాత్రమే సంతకం చేసి అందించాలన్నారు. లేటెస్ట్ అఫిడవిడ్ ఫామ్%--%26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు. ఇంటింటి ప్రచారానికి ఎటువంటి అనుమతలు అవసరం లేదని, అయితే ప్రచారం చేసే ప్రాంతం, ప్రచార సమయం మొదలైన్న వివరాలను మాత్రం సంబంధిత ఆర్వో కార్యాలయం, పోలీసుస్టేషన్‌లో సమాచారం మాత్రం తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. తమ పరిధిలోని అన్ని అనుమతులను కూడా ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు, పార్టీల అభ్యర్థులందరూ కూడా ముందస్తు అనుమతులు తీసుకుని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ఈవీఎం నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి రసూల్, సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, సీపీఐ నుంచి అజయ్‌కుమార్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో మధుసూదనశర్మ, ఎన్నికల విభాగం అధికారులు ఆషర్, అశోక్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం అవినీతి రహిత పాలన వైకాపా తోనే సాధ్యం.

## ఇంటింటా ఎన్నికల ప్రచారం లో నేతలు.
## ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి జగనన్న పాలనకు అండగా నిలవాలని విజ్ఞప్తి.



మదనపల్లి ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రజా సంక్షేమం అవినీతి రహిత పాలన వైకాపా తోనే సాధ్యమని ఇంటింటా ఎన్నికల ప్రచారం లో నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ మహమ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయి తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ సుబ్బారెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, వెలుగు చంద్ర, కోళ్ళ బైలు సర్పంచ్ ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యారెడ్డి లు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయతీలోని మేకల వారి పల్లి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అలాగే సాయంత్రం వైయస్సార్ కాలనీ పంచాయతీలో రాముల వారి గుడి నుండి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్బంగా గత ఐదు ఏళ్ళ కాలం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, గ్రామస్థాయిలోనే పరిపాలన, ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టి వచ్చే నెలలో జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్ ను, ఎంపీ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆశీర్వదించి చట్టసభలకు పంపాలని కోరారు. ఎన్నికల హామీల్లో చెప్పిన నవరత్నాలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉందన్నారు. ఇందులో ముఖ్యంగా విద్యార్థులు యువత భావితరాల భవిష్యత్తు కోసం విద్యకు ప్రాధాన్యత, ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, రైతు భరోసా, ఉచిత పంటలు బీమా, ఆసరా, చేయూత ఆరోగ్య శ్రీ వంటి పథకాలు అమలు చేసిన ప్రభుత్వం వైసిపి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకుంటేనే పెన్షన్ కానుక గడపగడపకు అందుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని గుర్తు చేశారు. కావున ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పరిపాలన గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న నవరత్నాలు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అన్నారు. ఆరోగ్యం ఓవైపు, మరోవైపు విద్య, వ్యవసాయం, సంక్షేమం ఉపాధి అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని అగ్ర బాగాన నిలిపిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. దేశానికె ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు నిలిచారని గుర్తు చేశారు. కావున శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. అలాగే ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆశీర్వదించి చట్టసభకు పంపాలన్నారు. డాక్టర్లు అనిల్ కుమార్ రెడ్డి, ఏవి సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే, ప్రతి ఇంటికి అవినీతి రహితంగా దళారుల ప్రమేయం లేకుండా, సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ప్రభుత్వంతోనే అది సాధ్య మవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కొ ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి, జేసిఎస్ ఇంచార్జి అనంత ముని శేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ కాలేజి విజయ దుందుభి

## -ఎ.జియమ్ చెన్నకృష్ణ రెడ్డి



కడప చిన్న చౌక్ ఏప్రిల్ 12 ( తరణం విలేకరి)శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కడప నారాయణ కాలేజి విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. అత్యధిక మార్కులతో నారాయణ విద్యార్థులు విజయాన్ని సొంతం చేసుకున్నారు అనిఎ.జియమ్ చెన్నకృష్ణ రెడ్డి అన్నారు. ఎంపీసీ గూపు నందు 470 కి పి. సుధీర్ కుమార్ రెడ్డి 466, సి. షర్మిల-466, పి, అంజలి- 466, బైపిసి గ్రూపు నందు 440 కి యం. పల్లవి - 435, యం. జోస్ని- 435, సాధించారు అని అన్నారు. విద్యార్థులు తమ పట్టుదలతో తల్లి తండ్రులు , అధ్యాపకుల యొక్క ప్రోత్సాహం తో విజయం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.యమ్ రామ మోహన్ రెడ్డి, కోర్ డీన్ చంద్ర కిషోర్ రెడ్డి, ప్రిన్సాల్స్ మురళి మోహన్, వెంకటస్వామి, రాఘవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సౌజన్య, సుమన్ , వెంకట రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తేలిపారు.

# సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం:

## ఈర్లి అనురాధ



(అనకాపల్లి.ఏప్రియల్12, తరణం ప్రతినిధి)అభివృద్ధి కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తన గెలుపుకి సహకరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లి అనురాధ కోరారు, మండలంలో అర్జునగిరి చెట్టుపల్లి పెదగోగాడ చుక్కపల్లి గ్రామాల్లో శుక్రవారం వైసీపీ కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం జరిగింది సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి నియోజకవర్గంలో గ్రామాలు వారీగా పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటుగా ఆయా ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించా మన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ జడ్పిటిసి శారద వరలక్ష్మి మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజు బాబు విశాఖ డైరీ డైరెక్టర్ సూర్య నారాయణ సర్పంచు బోడల ఉమ వైస్ ఎంపీపీ దర్మిశెట్టి స్వాతి కొండబాబు మజ్జి దేవానంద్ వైసిపి కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పిడియస్ యు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 197వ జయంతివేడుకలు

## -సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావుపూలే.




కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -12-(తరణం విలేఖరి)-బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లాకార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్ అన్నారు.గురువారం కడపనగరంలోని పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,వారి విద్యాభివృద్ధికోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది పూలే అంటూ ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.కుల,లింగ వివక్షతకు తావులేకుండా అన్నివర్గాలకు విద్య అందాలని,విద్యద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసినకృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు పట్టణనాయకులు నందు,ఆసిఫ్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలోఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి



నెల్లూరు, ఏప్రిల్ 12(తరణం బ్యూరో )2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. తొలుత నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గానికి, తరువాత జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆన్‌లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. రిజర్వు ఈవీఎంలను కూడా కేటాయించారు. ఈ ప్రక్రియను రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పూర్తి చేశారు.

# వాలంటరీ వ్యవస్థ పై అపోహలు వద్దు.

## నగర అభివృద్ధి లక్ష్యంగా నారాయణ సేవలు
## మాజీ మంత్రి నారాయణ సతీమణి రమాదేవి





నెల్లూరు ఏప్రిల్ 12(తరణం బ్యూరో )నెల్లూరు నగరం 48వ డివిజన్ కుక్కలగుంట మహాలక్ష్మి అమ్మ గుడి తదితర ప్రాంతాలలో.... మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు ముందుగా ఆమెకి డివిజన్ నాయకులు కార్యకర్తలు శాలువాలతో మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు , రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ...ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేగా నారాయణ గారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుపేదలను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలను మహిళలకు, పేదలకు అందించబోతున్నామని వాలంటరీ వ్యవస్థను తొలగిస్తామన్న అపోహాలు నమ్మొద్దని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సేవ చేసే వాలంటీర్లకు పదివేల రూపాయల గౌరవ వేతనం అందిస్తామని, స్థానికంగా తన పర్యటనలో తన దృష్టికి వచ్చిన మంచినీటి ,డ్రైనేజీ, దోమల సమస్యలను తమ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారాయణ సార్ పరిష్కరిస్తారని. అభివృద్ధి ఆయన లక్ష్యమని ఇవి కాకుండా ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నెల్లూరు నగరాన్ని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు.తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగర శాసనసభ్యులుగా పోటీచేస్తున్న పొంగూరు నారాయణ కు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు.

# శుక్రవారం 32,33 వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండిపల్లి

## కదం తొక్కిన పాత రాయచోటి
## 32,33 వార్డులప్రజలు
## మండిపల్లి,సుగవాసి కుటుంబాల కలయికతో
## పాత రాయచోటి 32,33 వార్డులలో భారీ స్పందన
## అభిమానంతో జై మండిపల్లి జై సుగవాసి
## అంటూ నినాదాలు
## మండుటెండలకు సైతం రాముడు వెంట
## నడిచిన కార్యకర్తలు.
## పాత రాయచోటి టిడిపికి కంచుకోట
## అని నిరూపిస్తూ కదం తొక్కిన ప్రజలు “”
## వైసిపి నియంతల హుకుంని లెక్కచేయని
## పాత రాయచోటి ప్రజలు





అన్నమయ్య ఏప్రిల్ 12( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటి పట్టణంలో పాతరాయచోటి 32,33వ వార్డు లో శుక్రవారం తెలుగుదేశం పార్టీ,జనసేన,భారతీయ జనతా పార్టీల కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్డు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రచారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులోని స్థానికులు బ్యాండు మేళాలతో,బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు.ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు.గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి ప్రజా,సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని ఆదరించి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రతి ఓటర్ కి రెండు ఓట్లు వేసే అవకాశం

ఉంటుందని ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి సైకిల్ గుర్తు , బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి పువ్వు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మండిపల్లి,సుగవాసి కుటుంబాల అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్క్ ల్ని అభివృద్ధి చేసింది నేనే...

## 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే
## రాగానే...చిల్డ్రన్స్ పార్క్ తోపాటు...నెల్లూరులోని పార్క్ లన్నింటిని సుందరంగా తీర్చిదిద్దుతా..
## మాజీ మంత్రి నారాయణ
## వేమ్మి రెడ్డి ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు ఏప్రిల్ 12(తరణం బ్యూరో )నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వాకర్స్ సభ్యులు, పలువురు వాకర్స్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీపీఆర్, నారాయణలు పార్క్ లో పర్యటిస్తూ... జిమ్ చేసి... షటిల్ ఆడి... వాకర్స్ తో కాసేపు సరదాగా గడిపారు. ఈ క్రమంలో వాకర్స్ ...వారి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...చిల్డ్రన్స్ పార్క్ లో నెలకొని ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వాకర్స్ కి వారు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారం మాకు ఎంతో అవసరమని...ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్ ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు నెల్లూరులోని చిల్డ్రన్స్ లో పర్యటిస్తూ... వాకర్స్ అందరిని కలుసుకొని... మీ అందరి అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుకి వేయాలని...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని కోరడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో...చిల్డ్రన్స్ పార్క్ ని సందర్శించడం జరిగిందని...ఆ సమయంలో పార్క్ కమిటీ సభ్యులందరూ జిమ్ సౌకర్యం కావాలని కోరడం జరిగిందన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి...మగవారికి సపరేట్‌గా...ఆడవారికి సపరేట్ గా జిమ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా పిల్లల కోసం స్కేటింగ్, వాళ్లు అడిగిన ప్రతీ ఒక్కటి చేశామని చెప్పారు. ఒకప్పుడు నెల్లూరులో చిల్డ్రన్స్ పార్కు, గాంధీ పార్కులు మాత్రమే ఉండేవన్నారు. మిగతా స్థలాల్లో పందులు, కుక్కలు తిరుగుతూ ఉండేవన్నారు. ఆ సమయంలో అధికారులతో మాట్లాడి అసలు నెల్లూరు నగరంలో ఎన్ని పార్కులు స్థలాలు ఉన్నాయో చెప్పాలని కోరామన్నారు. వెంటనే వారితో చర్చించి...సుమారు 80 పార్కులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటన్నింటిని కూడా అధికారులు చొరవ తీసుకొని పూర్తి చేశారన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందించామని తెలిపారు. అయితే అమరావతి రాజధాని నిర్మాణం కోసం అనేక దేశ విదేశాలు తిరగడం జరిగిందన్నారు. అదే విధంగా నెట్ లో కూడా సెర్చ్ చేసి...విదేశాల్లో రోడ్లు, డ్రైనేజీ సిస్టమ్, పార్కులను స్టడీ చేశానన్నారు. మన రాష్ట్రంలో కూడా పార్కులు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో...స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ సహకారంతో 114 మున్సిపాలిటీల్లో ఇదే విధంగా డెవలప్‌మెంట్ చేశామన్నారు. నెల్లూరులో దాదాపు 123 పార్క్ స్థలాలు ఉన్నాయని చెప్పారని...వాటన్నింటిని శాంక్షన్ చేశానని..దాదాపు 80 వరకు కంప్లీట్ చేశారని..మిగతావి మధ్యలోనే వదిలేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే... నెల్లూరులోని పార్క్ లన్నింటిని అభివృద్ధి చేసి...వాటన్నింటికి కార్పొరేషన్ కింద ఓ బడ్జెట్ కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా చిల్డ్రన్స్ పార్క్ లోని కరాటే స్థలాన్ని డెవలప్ చేస్తానన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వీపీఆర్, రాష్ట్రం నుంచి నేను పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి... చిల్డ్రన్స్ పార్క్ తోపాటు... నెల్లూరు నగరంలోని పార్క్ ల రూపురేఖలు మారుస్తామని వాకర్స్ కి, ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. నారాయణతో కలిసి చిల్డ్రన్స్ పార్క్ కి వచ్చి వాకర్స్ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు పార్క్ లో ఏ అభివృద్ధి జరగలేదని వాకర్స్ చెప్పడం జరిగిందన్నారు. నారాయణ అంటేనే ఓ బ్రాండ్ అని కొనియాడారు. నెల్లూరులో అభివృద్ధి జరిగిందంటే అది ఒక్క నారాయణ వల్లేనని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నారాయణ ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. దాని తరువాత వచ్చిన ప్రభుత్వం వాటిని మధ్యలోనే ఆపేసిందన్నారు. కేవలం రెండు నెలలు మాత్రమే అందరూ ఓపిక పట్టాలని...వచ్చేది మన ప్రభుత్వమేనని...సీఎంగా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నారాయణ అధికారంలోకి రాగానే నెల్లూరు రూపురేఖలన్నీ మారుతాయని...అందుకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్ ని వేమిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు





బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 12(తరణం విలేఖరి) :వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని తోట్లపల్లె పంచాయతీలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు బాబి, జడ్పిటిసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీర నారాయణ రెడ్డి లకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని వారు తెలిపారు. కావున మరోసారి వైయస్ జగన్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తోట్లపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, బెంగళూరు రమణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రత్న కుమార్, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, కాంట్రాక్టర్ రాయపురెడ్డి నరసింహారెడ్డి, జోగయ్య తో సహ మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి ఎన్నికల ప్రచార రధాన్ని ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు





అన్నమయ్య ఏప్రిల్ 12( తరణం బ్యూరో)శుక్రవారం రాజంపేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రచార చైతన్యరధానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన సోదరులు రాజంపేట తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలన్నారు.రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ విషయం గమనించి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసివేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

13.04_Thur-Tharanam 1-8.qxd 4/12/2024 7:46 PM Page 5



# అఖండ హనుమాన్ చాలీసా పారాయణం అర్చకులు అనీష్ ఆచార్య కోటపల్లి

ఖానాపూర్ ఏప్రిల్ 10(తరణంబ్యూరో) గ్రామాల్లో శాంతి సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలన్న దృపథం తో శ్రీ రామ నవమి పుర స్కరించు కొని ఖానాపూర్ మండలంలోని పవిత్ర ఉత్తర వాహిని గౌతమీ నది తీరాన పురాతన స్వయంభు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం సుర్జపూర్ లోఅఖండ హనుమాన్ చాలీసా నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు ఆచార్య అనిష్ కోటపల్లి నితీష్ లు తెలిపారు ఈ కార్యక్రమం ఏప్రిల్ 14న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి వేద పండితులు డాక్టర్ చక్రపాణి నరసింహామూర్తి పర్యవేక్షణలో యోగానంద సరస్వతి గోపాకృష్ణ మఠం అతిథిగా,హనుమాన్ చాలీసా పారాయణ

ఉపాసకులు శ్రీమాన్ భోగ శ్రీనివాస్ గురు స్వామి(కొండగట్టు ) కరీంనగర్ బృందం చే సామూహిక పారాయణం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వేలాదిమంది హనుమాన్ దీక్ష పరులతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ నిజాంబాద్ కరీంనగర్ జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని అన్నారు.ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవంలో పార్టీలకు అతిత%శీ%గా నాయకులు పాల్గొంటారని మధ్యాహ్నం మహ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు తులసీదాసు వరప్రసాదమైన హనుమాన్ చాలీసా పరమ పవిత్రమైనదని శారీరక ఆధ్యాత్మిక రుగ్మతలకు ఇదొక దివ్య ఔషధం అని హనుమాన్ చాలీసా ఒకే స్థలంలో







అవనంపై చేసిన దేవాలయ ప్రాంగణం సుర్జ పూర్కే దక్కిందని అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు తరలిరావాలని అర్చకులు ఆచార్య అనీష్ కోటపల్లి ప్రకటనలో కోరారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే ఘనంగా జయంతి ఉత్సవాలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలో గల తపస్వి ఫౌండేషన్ అనాథ శరణాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడు అయిన జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. సమాజంలో తరతరాలుగా అణగారిన వర్గాల సర్వతోముఖాభి వృద్ధికై 'సత్యశోధక్ సమాజ్' ను ఏర్పాటు చేసి ఈ వర్గాల అభ్యున్నతికోసం కృషి చేసిన గొప్ప మానవతా వాది. మానవుడు సర్వతోముఖాభి వృద్ధి చెందాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని భావించి శూద్రులకు, అతిశూద్రులకు ముఖ్యంగా మహిళల అక్షరాస్యతకై విశేషమైన కృషి చేశారు. తన భార్య అయిన సావిత్రి బాయి పూలేకు విద్య నేర్పించి అనంతరం ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించి 1848లో మహిళలకు తొలి మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారు. అలా సావిత్రిబాయి పూలే మనదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని అయ్యారు. అనంతరం దాదాపుగా మరో 52 పాఠశాలలు ఏర్పాటు చేశారు. పూలేకు చిన్నతనం నుండే ఛత్రపతి శివాజీ, జార్జ్ వాషింగ్టన్ ల జీవితాలు ప్రభావితం చేశాయి. థామస్ రచించిన మానవహక్కుల పుస్తకం అతని ఆలోచనలను పదునెక్కించాయి. మహాత్మా పూలే రచయితగా, సంపాదకుడిగా ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, అంటరాని తనానికి వ్యతిరేకంగా చైతన్యం కలిగించారు. అతను బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే వితంతువులయిన మహిళలకు పునర్వివాహాలకై ప్రజలలో చైతన్యం కలిగించారు. అనాథలకు వితంతు మహిళలకు అనేక



శరణాలయాలు ఏర్పాటు చేసి, గర్భవతులైన వితంతు మహిళలకు పురుడులు పోయించి వారికి ఒక నీడ కల్పించారు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడైన లొంఖాండేతో కలిసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు కృషి చేశారు. జ్యోతిరావు పూలే దంపతులు తరతరాలుగా అణగారిన వర్గాలు, మహిళల సర్వతోముఖాభి వృద్ధికై జీవితాంతం కృషి చేసివటువంటి పుణ్య దంపతు"లని కొనియాడారు. "నేటి యువత ఆ పుణ్య దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని మహిళా సాధికారతకు, బహుజనుల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు) సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేయడమే మనము వారికి అర్పించే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు, చందు శాంతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, శివరామకృష్ణ, ధర్మసాగర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండగ రోజు కూలి ఇంట్లో భోజనం చేసి పేదోడి గుండె తట్టిన ఎం ఎల్ ఏ బొజ్జు పటేల్

ఖానాపూర్ ఏప్రిల్ 12(తరణం బ్యూరో) రంజాన్ పండగ రోజు ముస్లిం ఇంట్లో భోజనం చేసి పేదవాడి గుండె తట్టిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ సంఘటనతో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుందిపేదోళ్ల వాడలో ఆకస్మికంగా వెళ్లి పండగ శుభాకాంక్షలు తెలుపడంతో ఆనందంలో మునిగిపోయిన ముస్లిం వాడప్రజలు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ రంజాన్ పండుగ రోజు ఉట్నూర్ లో చోటు చేసుకొంది.నెల రోజుల ఉ పవాసలా తరువాత గురువారం ముస్లింలు ఈదుల్ ఫితర్ పండుగ జరుపుకొన్నారు. ధనిక పేద తేడాలేకుండా ముస్లింలందరు తమ స్థాయిలో రుచికరమైన మైన వంటలు చేసుకొని పండుగ చేసుకొంటారు. అయితే ఆర్థిక స్థోమత లేని పేదోళ్లు పండగ ఎలా జరుపుకొంటారో ప్రత్యేక్షంగా చూడాలని వారి బాధలు వినాలానే ఆలోచన వచ్చిన వెంటనే ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఉట్నూర్ పట్టణంలోని మోమిన్ పుర పరిధిలో కడు పేదరికంలో ఉన్న ముస్లిం వాడకు వెళ్లారు. కడుపేరికంలో ఉన్న అల్లా బకష్ అనే కూలి ఇంటికి వెళ్లారు.ఆకస్మికంగా ఎలాంటి సమాచారం లేకుండా తమ వాకిట్లో అడుగు పెట్టిన ఎమ్మెల్యే ను చూసి పేద కుటుంబం పులకరించిపోయింది. ఎలాంటి సౌకర్యాలు లేని ఇంట్లో ఎమ్మెల్యేకు సకల మర్యాదలు చేసారు. ఇంటిల్లి పాదితో కలిసి ఎమ్మెల్యే భోజనం చేసారు. పాయసం తిన్నారు. వారి సమస్యలు విన్నారు. రెండు గదులున్న ఇంట్లో ఐదు కుటుంబాలు నివసిస్తున్నాయని అల్లా బకష్ ఎమ్మెల్యే కు తెలిపారు. తనకు పెన్షన్ రావడం లేదన్నారు. తాను ఉన్నానని ఎమ్మెల్యే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇంటి భూమితో పాటు ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్ మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు.పేదోడి ఇంటికి ఎమ్మెల్యే వచ్చారని తెలిసి వాడ వాడంతా కదిలి వచ్చింది. వారి మొహాల్లో కొత్త ఆనందం వెల్లివిరిసింది. చిన్నా పెద్ద అందరు కలిసి ఎమ్మెల్యే తో కలిసి ఫోటోలు దిగారు. తమ జీవితానికి సరిపడే ఆనందం దొరికినట్టు సంబర పడ్డారు. వాడలో ప్రతి ఒక్కరిని కలిసి ఎమ్మెల్యే ఈద్ శుభాకాంక్షలు



తెలిపారు.గతంలో పండుగలు, పబ్బాల సమయంలో ఎమ్మెల్యేలు తమకు కావలసిన వారి ఇంటికి మాత్రమే వెళ్లే వారు. అందుకు భిన్నంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పేద కూలి ఇంటికి వెళ్లి వారి ఆనందంలో భాగ స్వామి కావడం,కనీసం మినరల్ వాటర్ కూడ దొరకని ఆ కుటుంబం ఇంట్లో భోజనం చేయడం చర్చనియంశం అయింది. పేదరికం స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన వెడ్మ భోజ్జు పటేల్ పేదల సంక్షేమం కోసం పాటుపడడం చూస్తుంటే ఖానాపూర్ నియోజకవర్గం లో అన్ని ప్రాంతాల అభివృద్ధికి పాటుపడతాడు అన్న విశ్వాసం ప్రజల్లో కలుగుతుంది అయితే ఈ విశ్వాసాన్ని నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు వర్తింప చేసి అభివృద్ధికి బాట వేయాలి ప్రజలు కోరుతున్నారు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో విద్యా వైద్య సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు శాశ్వతంగా నిర్మింపజేయాలని ఎమ్మెల్యే బోజ్జు నుకోరుతున్నారు

# జామ మజీద్ అధ్యక్షుడిగామొహ్మాద్ జహీర్ అహ్మాద్

ఖానాపూర్ ఏప్రిల్ 12(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ జామ మజీద్ అధ్యక్షులుగా మొహ్మద్ జహిర్ అహ్మద్ తోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర వక్ఫబార్డ్ రోజాకు రజాక్ మంజిల్ పబ్లిక్ గార్డెన్ నాంపల్లి కార్యాలయం ద్వారా శాఖ పరంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి ఇందులో ఉ పాధ్యక్షులుగా మహమ్మద్ ముషీర్ కార్యదర్శిగా మహమ్మద్ ఆసిఫ్ అలీ కోశాధికారిగా మహమ్మద్ మునీరుద్దీన్ సభ్యులుగా షేక్ అన్సర్ హైమధ్ మహమ్మద్ నసురుల్లా ఖాన్ సయ్యద్ సాబిర్ హుస్సేన్ మహమ్మద్ ఎంతజ్ ఉద్దీన్ సాజిద్ అహ్మద్ ఖాన్ మహ్మద్ ఈద్రిస్ సయ్యద్ జియా ఉద్దీన్ లు ఉన్నారు రెండు సంవత్సరాల పాటు కార్యవర్గం గడువు ఉంటుందని వక్ఫబోర్డ్ తెలిపింది మజీద్ తో పాటు ఈదుగా కబ్రిస్తాన్ అఘూరా న వ్యాపార సముదాయాలు కూడా కమిటీ కి వర్తిస్తాయని పేర్కొంది



# అమీన్ పూర్ ఘనంగా రంజాన్ వేడుకలు పాల్గొన్నమున్సిపల్ చైర్మన్.

## .తుమ్మల పాండురాంగారెడ్డి



పఠాన్ చేరు, ఏప్రిల్ 12 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని రంజాన్ పర్వదినం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రార్థనల్లో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన..భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండగ సందర్భంగా కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. ముస్లింలు నెల రోజులు ఉపవాసం చేస్తూ, పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను పఠిస్తూ, జకాత్, ఫితర్ అనే దానధర్మాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో కఠిన నియమాలతో నిర్వహించుకునే పవిత్రమైన పండుగ ఈ రంజాన్ అని అన్నారు. ఆ అల్లా మాలిక్ కరుణతో ముస్లిం సోదరులందరూ కలిసిమెలిసి సంతోషంగా ఆయు రారోగ్యాలతో బతకాలని అన్నారు. ఇక భారత దేశంలో హిందువులు ముస్లింలు కలిసిమెలిసి, ముస్లింల పిలుపుమేరకు ఇఫ్తార్ విందులో పాల్గొంటూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకొని, ముస్లింలందరికీ ఈద్ ముబారక్, తెలియజేసారు.

# షబ్బీర్ పాష నియోజకవర్గ మైనార్టీ అబ్జర్వర్



ఖానాపూర్(కడం )ఏప్రిల్ 12(తరణం బ్యూరో) రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుగునక్క ను గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గ మైనారిటీ అబ్జర్వర్ షబ్బీర్ పాషా అన్నారు కడం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంపాల్గొన్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అతి తక్కువ కాలం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,అలాగే కాంగ్రెస్ పార్టీ గ్యారంటి లు,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళు తూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలన్నారు.మైనార్టీ వర్గన్నీ చైతన్య పరిచి కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకునేల అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం షబ్బీర్ పాషా ను కడం మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అబ్జర్వర్ షబ్బీర్ పాషా అబ్జర్వర్ టీం సభ్యులు సలీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్,పట్టణ అధ్యక్షులు వాజిద్ ఖాన్,మైనార్టీ మండల అధ్యక్షులు బబ్లూ,వసిఉద్దీన్,ఆయాజ్,మక్బుల్ ఖాన్,మిర్జాబేగ్,షేర్ఫోద్దీన్,జావిద్,అత్తు,ఆఫ్రిది,సల్మాన్,ధర్మయ్య,ముస్కు రాజు,రాజేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్లో నవరాత్రులు ప్రారంభం



ఖానాపూర్ ఏప్రిల్ 12(తరణం బ్యూరో) రానున్న శ్రీరామనవమి సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పవిత్ర ఉత్తర వాహిని గోదావరి నది తీరాన నవరాత్రి ఉ త్సవాలు ప్రారంభమయ్యాయి స్థానిక శ్రీరామ్ నగర్ లో గల ప్రాచీన సీతారామచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సాయంత్రం వేళలో స్వామివారి పల్లకి సేవ ఊరేగిస్తున్నారు సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేస్తూ కార్యక్రమాలు విజయవంతం జరిగేలా వందల సంఖ్యలో భక్తులు ఇప్పటికే ఆంజనేయ దీక్షలు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు కనుల పండుగ ప్రతి ఏటా జరిగే సీతారామ కళ్యాణం ఏర్పాట్లను ఆలయ కమిటీ చేస్తుంది ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి సీతారాముల కృపకు పాత్రులు అవుతారు భక్తాంజనేయ బృందం చే ఘనంగా బజన కార్యక్రమాలు జరుగుతున్నాయి

13.04_Thur-Tharanam 1-8.qxd 4/12/2024 7:46 PM Page 6



# నిత్యపూజకోనకు ప్రతి సోమవారం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి-

## తాళపత్ర పరిశోధకులు ఎన్.మునికుమార్



సిద్ధవటం ఏప్రిల్ 12(తరణం విలేఖరి) కడప ఆర్టిసి బస్టాప్ నుంచి ప్రతి సోమవారం నిత్యపూజకోనకు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని తాళపత్ర గ్రంథపరిశోధకులు నాగదాసరి మునికుమార్ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.ప్రతి సోమవారం ఉదయం ఉదయం 06:30 నిమిషాలకు బయలుదేరి 08:00 గంటలకు నిత్యపూజకోనకు చేరుకునే విధంగా, తిరుగు ప్రయాణంలో నిత్యపూజకోనలో మధ్యాహ్నం 03:00 గంటలకు బయలుదేరి 04:30 నిమిషాలకు కడపకు భక్తులు చేరే విధంగా చూడాలని ఆయన ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మంజుల కిరణ్ ను కోరారు.నిత్యపూజకోనకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల స్వామివారికి దర్శనానికి వెళ్లే భక్తులకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆర్టీసీ అధికారులకు విన్నవించారు రూట్ మ్యాప్: ఆర్టీసీ బస్టాండ్ పాత బస్టాండ్, మాచుపల్లి బస్టాండ్, టక్కోలి, మాచుపల్లి, మూలపల్లి, సిద్ధవటం,వంతాటి పల్లె నిత్యపూజకోనకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాది భారవి, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్థులు.

## ప్రిన్సిపాల్ ఎ.తారకరామ నాయుడు, ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ వెల్లడి.



మదనపల్లె ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం వెలువరించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.తారకరామనాయుడు,ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను కె.యశస్విని -463, ఎస్.సాయి నందిని, ఎస్.అర్బిన్ తాజ్, ఎల్.రూహి జైబా, సుహానాలు సంయుక్తంగా - 462 మార్కులు, బైపీసీలో 440 మార్కులకు గాను ఎ.మౌనిక 424 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకుగాను 983, వి.సాయి మేఘన 981, బైపీసీలో వి.అక్షయ 977 మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు. అదేవిధంగా మొత్తం 74 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. పట్టణంలో వరుసగా మూడు సంవత్సరాలు ఉత్తమ మార్కులు తో ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇంతటి అద్వితీయమైన ఫలితాలకు కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని వారు స్పష్టం చేశారు.

# ఇంటర్ ఫలితాలలో "డాక్టర్ హిమ శేఖర్ జూనియర్ కాలేజీ"విద్యార్థి జిల్లా ఫస్ట్

## ..ప్రిన్సిపాల్ పి.సురేష్



(అనకాపల్లి,ఏప్రియల్12, తరణం ప్రతినిధి)ఇంటర్ ఫలితాలలో స్థానిక గవరపాలెం దాసరిగెడ్డ రోడ్డు వద్ద గల డాక్టర్ హిమ శేఖర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ కె.జనార్దన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె దిలీప్ కుమార్ (హెచ్ టి 2406212004)1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి అనకాపల్లి జిల్లా లో ప్రథమ స్థానంలో నిలవగా పి నిహారిక 984,పి నిఖిల్ 983,కె శ్రీనివాస్ 977, జి తేజస్విని 975 ,వి వైష్ణవి 975,కె దివ్యవాణి 967,కే రూపేష్ 966,డి శ్రీకరి 961, అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీలో యు దేవి గాయత్రి 462,ఎస్ తరుణ్ 462,రోషిని 458,ఎం సునీత 457, వై మోహిత 456 ఎన్ సాయి ప్రవల్లిక 456,ఏ లిఖిత 456,బైపిసి విభాగంలో ఏ పూజిత 465, కే హేమలత 461,మార్కులు సాధించగా, సిఇసి విభాగంలో వి.నందిని 500 మార్కులకు గాను 477 మార్కులు సాధించి అనకాపల్లి టౌన్ ప్రథమ స్థానంలో నిలిచింది.డాక్టర్ హిమశేఖర్ కాలేజీ ఐఐటి క్యాంపస్ లోని స్పెషల్ బ్యాచ్ విద్యార్థులందరూ అద్భుతమైన ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ పి. సురేష్ ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారందరినీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.హెచ్. వి.భాస్కర్ మరియు అధ్యాపకులు పూర్ణచంద్రరావు, నాగశివ,రమేష్,సతీష్ , సూర్య,శ్రీను,హరిబాబు, రాముడు,రాజు, నర్సింగరావు,మల్లికార్జునరావు,దివ్య, మంజు భార్గవి,ప్రియాంక,నాగలక్ష్మి అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి తెలుగుదేశం లోకి 40 కుటుంబాలు చేరిక



పెండ్లి మరి, 12, తరణం విలేఖరి, పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి గ్రామపంచాయతీ లోని పగడాల పల్లె గ్రామం నందు శనివారం రోజున పామిడి రామచంద్ర రెడ్డి రామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పామిరెడ్డి చెన్నారెడ్డి పామిరెడ్డి యుగంధర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో నలభై కుటుంబాలు చేరడం జరిగింది తెలుగుదేశం ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో కండువా పుచ్చుకోవడం జరిగింది వీరి వెంట తెలుగుదేశం మండల అధ్యక్షుడు గంగిరెడ్డి నాయకురాలు అంజలి నాగమల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు చిన్న చెన్నారెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# వీరబల్లి మండలం లో వైసిపి నుండి టిడిపి లోకి వలసలు ప్రారంభం

## గాలివీటి సోదరుల అత్యంత సన్నిహితుడు ఆకేపాటికి వీర విధేయుడు సర్పంచ్ నేతి ఆంజనేయులు టిడిపిలో చేరిక





అన్నమయ్య ఏప్రిల్ 12( తరణం బ్యూరో )అన్నమయ్య జిల్లా.రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలంలో వైసీపీ నుండితెలుగుదేశం పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయి. మాజీ ముఖ్యమంత్రిరాజంపేట ఉమ్మడి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీ నాయకులు గాలివీటి సోదరులకు అత్యంత సన్నిహితుడు,రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి వీరధేయుడు సానిపాయ గ్రామ సర్పంచ్ నేతి ఆంజనేయులు తననివాసంలో వైసిపి పార్టీని విడిచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా వీరబల్లి మండలంలో పలు గ్రామాలకు సంబంధించిన వైసీపీ నాయకులతో టిడిపి నాయకులు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం రాజంపేట బిజెపి నాయకులు శ్రీనివాసులు. బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల విజయదుందుభి.

## హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి.



మదనపల్లె ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్ నిర్మల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ విద్యార్థులు అత్యుత్యమ మార్కులు సాధించి తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచారన్నారు. ఆహ్లాదిత-462, ముస్కాన్ 454, పుతిన్ రెడ్డి -454, ఛాయా కృష్ణ - 445, టి.సునీత-443, ఆదిల్ అహ్మద్ - 436, టి.అయేషా 436, బి.యామిని-434, సయ్యద్ మరియమ్ - 425, ప్రవీణ్ కుమార్ రెడ్డి-420, పార్థ సారధి- 418, నిఖిత రెడ్డి-409, రుహియా ఫీజా - 409, రోషిణి భాను - 406 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా సి.ఈ.సి గ్రూపు నందు కరిష్మా- 466, నిరూప- 417, ప్రియవర్ధన్ - 407, వర్షిణి-406 హర్షవర్ధన్ నాయక్ 401 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని కళాశాలకు అందించిన విద్యార్థులు వారి తల్లి దండ్రులకు మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ తమ కళాశాల ఖ్యాతిని పెంచుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు చొరవ చూపుతామన్నారు.

# ఇంటర్ లో అద్భుత ఫలితాలు సాధించిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు.

## కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు.



మదనపల్లి ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాదించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు తెలిపారు.స్థానిక బస్టాండ్ సమీపంలో గల విజయవాడ శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యద్భుత ఫలితాలతో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు కితాబు నిచ్చారు. ఇందులో జూనియర్ ఇంటర్ ఎంపీసీ నందు ఆర్.తేజస్విని 470 కి గాను 463 సాధించింది. అలాగే ఎస్. తరుణశ్రీ 470 కి 460 మార్కులు, పి. వైష్ణవి కి 440 కి 423 మార్కులు, ఎం. హర్ష వర్ధన్ 500 కి 472 మార్కులు, సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో ఎస్. రెడ్డి పావని 973/1000 మార్కులు, ఎంపీసీ లో ఈ. నీరజ్ 1000 కి 971మార్కులు మరియు బైపిసి లో ఆర్. గాయత్రి 1000 కి 978 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా 400 పైగా 30 మంది మరియు 900 పైగా 29 మంది మార్కులు సాదించారని చెప్పారు. ఈ విజయానికి కారణ మైన విద్యార్థులు, వారి తల్లి దండ్రులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా శభాకాంక్షలు తెలిపింది. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు.

## మొదటి సంవత్సరం ఎంఈసీ, సీఈసీలలో టౌన్ ఫస్ట్. కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి.



మదనపల్లె ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపీ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని శ్రీమదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటరని ఆ కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.ఇ.సి గ్రూప్ నందు 500 మార్కులకుగాను జి.యక్షిత -491, సి.ఇ.సి గ్రూపు నందు జి.గురుచరణ్-486 మార్కులు సాధించి మదనపల్లి టౌన్ ఫస్ట్ గా నిలవడం గర్వ కారణమన్నారు. ఎం.పి.సి గ్రూపు నందు 470 మార్కులకు గాను సి.రెడ్డి లోకేష్ 462, కే.అనిల్ కుమార్ 460, డి.జ్ఞానప్రియ-459, డి.సాయి ప్రణతి-458, ఎన్.మౌనిక-458, డి.పూజిత 455, ఎన్.మహాలక్ష్మి-455, పి.రెడ్డి రేవతి -455, పి.హరీష్-455 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి గ్రూపు నందు 1000 మార్కులకుగాను కె.వందన-981, బి.వెన్నెల-972, పి.నందిని-966, ఎం.శ్రీధర్-960, జి.పుష్ప - 960, బి.పల్లవి-956, యం.స్వాతి - 954, బై.పి.సి నందు యస్.చిట్టి - 974, సి.ఇ.సి నందు సి.భావన - 926 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లి దండ్రులకు, అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

# 80,వ వార్డులో వైసీపీ అభ్యర్థులకు జననీరాజనాలు

## ప్రజా సంక్షేమం వైసీపీ తోనే సాధ్యం
## బూడి,భరత్ లకు అపూర్వ స్వాగతం
## .. బుద్ధ నరసింహ రాజు



(అనకాపల్లి.ఏప్రియల్ 12,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 80,వ వార్డు లో శ్రీ నూకంబికా అమ్మవారి దేవస్థానం డైరెక్టర్,వైసీపీ నాయకులు బుద్ధ నరసింహ రాజు ఆధ్వర్యంలో తమ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గవరపాలెం జీవీఎంసీ 80వ డివిజన్ పరిధిలోని శతకం పట్టు,బుద్ధ గంగు నాయుడు గారి వీధి,చిన రామస్వామి కోవెల,విల్లూరి అక్కయ్య నాయుడు గారి వీధి,రచ్చరాల, విజ్ఞాన సమితి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది,ప్రజా సంక్షేమం వైసీపీ తోనే సాధ్యమని అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పేర్కొన్నారు.వార్డు వైసీపీ కార్పొరేటర్ కొణతాల నీలిమ,వార్డు వైసిపి ఇన్చార్జ్ కొణతాల భాస్కర్ రావు,శ్రీ నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ నేతృత్వంలో భరత్ కు,బూడి ముత్యాల నాయుడు కు అడుగడుగునా స్థానికులు నీరాజనాలు పలికారు.రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ కే మా ఓటు అంటూ నినాదాలు చేశారు.భరత్ కు మద్దతు పలికారు.ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన భరత్,ముత్యాల నాయుడులు ముందుగా శతకం పట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరులు,కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా భరత్ ప్రజలతో మమేకమయ్యారు,ఆప్యాయంగా అందరిని పలకరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మే 13,న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఒక్క అవకాశం కల్పించాలని వినమ్రపూర్వకంగా ఓటును అభ్యర్థించారు.భరత్ విజ్ఞప్తికి ప్రజల నుంచి సానుకూల స్పందన వ్యక్తమైంది.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కేవలం ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.ప్రజలు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనకాపల్లి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు,నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. అనకాపల్లి ని పారిశ్రామిక హబ్ గా మారుస్తానన్నారు.వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.కాగా ప్రజలు తమ చల్లని దీవెనలు, ఆశీర్వాదాలు తనకు అందించి గెలిపించాలని కోరారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా భరత్ ను, ఎంపీ అభ్యర్థిగా బుడి ముత్యాల నాయుడు ను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు కార్యకర్తలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్ కు,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు,అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి,80వ వార్డు వైసిపి కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు దంపతులకు పూలమాలలు వేసి దుస్సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాంద్రేగుల యశ్వంత్,రాష్ట్ర వైసీపీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, వైసీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కే యం నాయుడు,గౌరీ పిఎసిఎస్ అధ్యక్షుడు విల్లూరి శివసూరి, వైసిపి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు వేగి త్రినాథ్, ఉగ్గిన అప్పారావు, భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు డివి నర్సింగరావు, బుద్ధరాజు,కొణతాల కృష్ణంరాజు,పెంటకోట అప్పలనాయుడు, మద్దాల శివ నాయుడు,కర్రి మోది నాయుడు,పెంటకోట శ్రీను,కర్రి రమేష్,కర్రి రుద్ర నాయుడు, ఆడారి శోభన్,పెంటకోట దామోదర్,రూప్ తేజ,మాజీ కౌన్సిలర్ దాడి నారాయణ రావు,కాంద్రేగుల రాము,గై పూరి రాజు,మునూరు శ్రీనివాసరావు,నడిశెట్టి మధు, కళ్యాణ్ చక్రవర్తి, పెంటకోట శ్రీను, కోరిబిల్లి యుగంధర్, దూదుల వాసు, శివ నాయుడు,మారిశెట్టి శ్రీనివాసరావు,పీలా శ్రీనివాసరావు,కాంద్రేగుల రాము తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి టిడిపి లో చేరిన యాభై కుటుంబాలు.

## త్వరలో మరిన్ని చేరికలు జరుగుతాయని ప్రకటన. కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన షాజహాన్ బాషా.



మదనపల్లి ఏప్రిల్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా సమక్షంలో 32 వార్డ్ లో రామూర్తి నాయుడు, పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి, చేనేత నాయకులు మాజీ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బొమ్మి శెట్టి పురుషోత్తం, వేల్పుల వెంకటేష్ ల సంయుక్త ఆధ్వర్యంలో టీడీపీ బూత్ 103 ఇంచార్జి ఆది నారాయణ సహకారం తొ వైసీపీ బూత్ ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తల తొ పాటు సుమారు 50 కుటుంబాలు చేరడం జరిగింది. వీరిలో నాగ భూషణ, శ్రీనివాసులు, నాగరాజు, సుధాకర్, బాలాజీ, ఆనంద, గణేష్, చలపతి, మల్లికార్జున, వెంకటచలపతి, రెడ్డి భాస్కర్, పురుషోత్తం, పించ రెడ్డప్ప టీడీపీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ అమ్మ చెరువు మిట్ట మరియు 32 వ వార్డు కి చెందిన మహిళ లు, ప్రజలు చేరడం సంతోషం గా ఉందన్నారు. వారంతా తమ కుటుంబ సభ్యులు గా వారికి ఎలాంటి కష్టం వచ్చిన అండగా ఉంటామని ప్రకటించారు. త్వరలోనే మరిన్ని చేరికలు జరగనున్నరిని, ఇందులో ప్రజా ప్రతినిధులతొ పాటు చాలా మంది వున్నారని వెల్లడించారు. తెర వెనుక రాజకీయాలు చేసే వారు అక్కడికే పరిమితం అయి పోతారని ఏద్దేవా చేశారు. ఇప్పటికె నియోజకవర్గం ప్రజలు ఎవరి పక్షమో నిర్ణయం తీసుకొన్నారని పేర్కొన్నారు. వచ్చేది ఎన్డిఏ ప్రభుత్వం చంద్రబాబు ముఖ్య మంత్రి అవుతారని దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో టిడిపి కి స్థిరమైన ఓటు బ్యాంకు ఉందని, పార్టీ విజయం కోసం పనిచేస్తున్నారని ప్రకటించారు. దొంతో ఎన్నికలు ఏకపక్షంగానే జరగనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శియాదగిరి దొరస్వామి నాయుడు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, మల్లికార్జున నాయుడు, రాష్ట్ర నాయిబ్రహ్మ సాధికార సమితి మంగళ ప్రభాకర, కత్తి లక్ష్మన్న, విజయ్ కుమార్, బావజాన్, డాన్స్ రెడ్డప్ప చేనేత విభాగం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, నరసింహులు, జివి నాయుడు, శంకర్,ముంబై దుర్గా తొ పలువురు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు

## - టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి



ఒంటిమిట్ట ఏప్రిల్ 12 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ తో కలసి శు క్రవారం ఈవో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పిఏసిలోని సమావేశ హాలులో ఈవో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భద్రత, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు, కంట్రోల్ రూం, సీసీ కెమెరాలు, కల్యాణోత్సవం సందర్భంగా విద్యుదీకరణ అంశాలు, అగ్నిమాపక వాహనం, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు తదితర అంశాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు.జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టీటీడీ తరపున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. వాటిని సమన్వయంతో పూర్తి చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ, ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బ్యారికేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారామెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, టీటీడీ సిఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవో నటేష్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# గాలివీటి సోదరుల ఆధ్వర్యంలో చల్లని త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు



అన్నమయ్య ఏప్రిల్ 12 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి, సుండుపల్లి , రాజంపేట మండలాల్లో ని పలు ప్రాంతాలలో వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రాజంపేట నియోజవర్గం వైసీపీ సీనియర్ నాయకులు గాలివీటి విజయసాగర్ రెడ్డి మదన్ రెడ్డి శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్ల ప్రతి ఒక్కరు సమాజంలో నారాయణ సేవ చేయాలని పెద్దవారి అడుగుజాడల్లో పిల్లలు నడుచుకోవాలని ఆయన అన్నారు ఎండలు విపరీతంగా ఉండటం వల్ల చల్లని మజ్జిగ చల్లని నీళ్లు ప్రజలకు ఉచితంగా సరఫరా చేస్తున్నామని ఆయన అన్నారు. వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల ద్రాహం తీర్చడం ఎంతో పుణ్యమైన కార్యక్రమము అని ఆయన అన్నారు . ప్రతి ఒక్కరు మానవసేవే మాధవసేవ అన్ని దానాలు కన్నా అన్నదానం గొప్పదని అందులో నీళ్లదానం చాలా పుణ్యమైన సంకల్పమని ఆయన అన్నారు పశుసేవయే పరమాత్మ సేవ మూగజీవులకు కోతులకు కుక్కలకు ప్రతిరోజు అక్కడక్కడ నీళ్లు తొట్టలలో ఏర్పాటు చేస్తే పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లోకుపోయిన మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ఏప్రిల్ మే రెండు మాసాలు ఎండలు విపరీతంగా ఉండటంవల్ల ప్రతి ఒక్కరికి దాహం తీర్చడం మహాత్ముల అడుగుజాడల్లో యువకులు నడుచుకోవడం స్వామి వివేకానంద సూక్తులు పాటించడం మంచి ధైర్యం ఉండడం సమాజానికి సేవ చేయడం మంచి మంచి అలవాట్లు పెద్దల అడుగుజాడల్లో నడుచుకోవడం చాలా మంచి సంకల్పం ఉన్నారు ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ఒంటిమిట్ట ఏప్రిల్ 12 తరణం విలేఖరిఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం టీటీడీ వేద పండితులు నిర్వహించారు. . ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పారు.. అనంతరం ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.ఏప్రిల్ 13న పసుపు దంచే కార్యక్రమం : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. ఏప్రిల్ 17న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో ఈ పసుపును వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# కోదండరాముని కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు
### ఏప్రిల్ 16 నుండి 26 వరకు బ్రహ్మోత్సవాలు, 17న శ్రీరామ నవమి, 22న కల్యాణోత్సవం
### ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటించాలి



కడప ,ఒంటిమిట్ట, ఎప్రిల్ 12 (తరణం బ్యూరో) : ఎన్నికల కోడ్ అమలు పక్కాగా పాటిస్తూ.. ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండరామ బ్రహ్మోత్సవాలు, కల్యాణ మహోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో... టీటీడీ ఈఓ ఏ.వి. ధర్మారెడ్డి, జేసి గణేష్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్ లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఏప్రిల్ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో.. ఎక్కడా కూడా మోడల్ కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అదేశలు జారీ చేశారు. ఈ విషయంలో టిటిడి అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఎప్రిల్ 22వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తదితర ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున.. భారీ భక్తజన సందోహం రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారుభక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బ్యారికేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారామెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, మెడికల్ డిపార్ట్మెంట్ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు.. అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 22వ తేదీన సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 సమయంలో కల్యాణోత్సవం చేస్తున్నందున విద్యుత్ దీపాలంకరణతో పాటు.. అత్యంత పటిష్ట భద్రతా చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా.. ఎక్కడా కూడా రాజకీయ నాయకుల ఫోటోలు బ్యానర్లు, కటౌట్లపై కనిపించకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం అనుబంధ శాఖల అధికారులతో ఏర్పాట్లకు సంబంధించిన అంశాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టీటీడీ తరపున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. వాటిని సమన్వయంతో పూర్తి చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తితిదే అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. కల్యాణ వేదిక, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారుబ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలుఏప్రిల్ 16న సాయంత్రం – అంకురార్పణ17వ తేదీన ఉదయం – ధ్వజారోహణం(మీథున లగ్నం) సాయంత్రం – శేష వాహన సేవ18న ఉదయం – వేణుగానాలంకారము, సాయంత్రం – హంస వాహన సేవ

19న ఉదయం – వటపత్రశాయి అలంకారము, సాయంత్రం – సింహ వాహన సేవ

20న ఉదయం – నవనీత కృష్ణాలంకారము, సాయంత్రం – హనుమత్సేవ21న

ఉదయం – మోహినీ అలంకారము, సాయంత్రం – గరుడసేవ22న ఉదయం – శివధనుర్భంగాలంకారము, సాయంత్రం – కళ్యాణోత్సవము(సా.6.30– రా.8.30) గజవాహనము 23న ఉదయం – రథోత్సవం24న ఉదయం – కాళీయమర్ధనాలంకారము, సాయంత్రం – అశ్వవాహన సేవ25న ఉదయం – చక్రస్నానం, సాయంత్రం – ధ్వజావరోహణం26న సాయంత్రం – పుష్పయాగంఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, బద్వేలు ఆర్డీవోలు మధుసూదన్, వెంకట రమణ, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవోల నటేష్ బాబు, కడప డీఎస్పీ షరీఫ్, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డీడీ రాజీవ్ మైఖేల్, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు రమణ, వీరన్న, ఆర్టీవో, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సర్వసభ్య సమావేశానికి హాజరైన ఒంటిమిట్ట కూటమి సభ్యులు



ఒంటిమిట్ట ఏప్రిల్ 12 తరణం విలేఖరి అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని ఏ బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు రాజంపేట అసెంబ్లీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి వర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ,రాజంపేట ఎంఎల్ఏ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ,టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ,పోలి సుబ్బారెడ్డి ,సాయి లోకేష్ ,నాగోతు రమేష్ నాయుడు, వేమన సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు మాజీ కళ్ళు గీత కార్పోరేషన్ డైరెక్టర్, టిడిపి సీనియర్ నేత కొమర వెంకట నరసయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, శ్రీనివాసులు, వెంకటేష్, గోపాలకృష్ణ, హరినాద్ రెడ్డి, వినోద్ రెడ్డి, మండల పరిధిలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేట ను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

### రాష్ట్రమంతా ఒక తీరు రాజంపేటలో ఒక తీరు
### రాజంపేటలో రాజకీయాన్ని వ్యాపారం చేశారు





రాజంపేట .ఏప్రిల్. 12 (తరణం ప్రతినిధి)రాబోవు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా సు గవాసి బాలసుబ్రమణ్యమును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాజంపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని రాజంపేట బిజెపి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుభవాసి బాలసుబ్రహ్మణ్యం లు అన్నారు. శుక్రవారంరాజంపేటలో ఏబి చంద్రారెడ్డి గార్డెన్స్ లో ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% అన్నమయ్య జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, అలాగే రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి సుబ్రమణ్యం, మాజీ రాజ్యసభ సభ్యులు రామచంద్రయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటలో రాజకీయాన్ని వ్యాపారం చేశారని, రాష్ట్రమంతా ఒక తీరు అయితే, రాజంపేటలో ఒక తీరుగా ప్రవర్త పరిపాలన ఉందని వారన్నారు. 195లో ఏర్పడిన రాజంపేట రెవిన్యూ డివిజన్ బ్రిటిష్ కాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని ,తర్వాత పాలకులు ఏమి పట్టించుకోలేదని ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతాన్ని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కోరికలు అన్ని తీరుస్తామని తెలియజేశారు. రాజంపేటకు జిల్లా కేంద్రం రావాల్సిందేనని, అలాగే మెడికల్ కాలేజీ రావాల్సిందేనని కానీ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా ఆ రెండు కూడా ఈ ప్రాంతం నుంచి తరలి పోయాయని వారు అన్నారు. తిరిగి వాటిని తీసుకొచ్చి పునర్ వైభవం కలిగిస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో ఏదైనా ప్రభుత్వం వస్తే అభివృద్ధి చెందాలే కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం వస్తే పూర్తిగా రాష్ట్రం అధోగతి పడుతుందని అన్నారు. ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆదరించి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగోతు రమేష్ నాయుడు, బిజెపి రాజంపేట ఎన్నికల ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, అతి కారి దినేష్ మాట్లాడుతూ ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. ఈ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో 12.5 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి ప్రతి ఒక్కరు నెత్తి పైన రెండు లక్షల అప్పు మోపిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వారన్నారు అలాగే ఈ రాష్ట్రానికి ఎన్నో విపత్తుల వచ్చాయని, ఉదాహరణకు తిత్లి తుఫాన్ ,హుదూద్ తుఫాన్ వాటన్నిటికన్నా మించిన నష్టాన్ని కలిగించిన ఏదైనా ఉందంటే అది 2019లో జగన్మోహన్ రెడ్డి రూపంలో మన రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద దరిద్రం హరిష్టం కారణంగానే ఈ రాష్ట్రం ఎంతో వెనకబడిపోయిందని అన్నారు. కానీ ప్రజలందరూ కూడా సిద్ధంగా ఉన్నారని వారిని ఇంటికి సాగనంపడానికి అని వారన్నారు. పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బిజెపి, తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రీజెన్సీ నలంద కళాశాల విద్యార్థులు ప్రభంజనం

### సి ఏ ఓ విజయ చందు



రాజంపేట .ఏప్రిల్. 12 (తరణం ప్రతినిది)రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాజంపేట పట్టణంలోని రీజెన్సీ నలంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని రీజెన్సీ నలంద కళాశాల సి ఏ ఓ విజయ చందు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో విద్యార్థిని సుహాన్ ఫిర్దోజ్ 470/464 మార్కులను సాధించి రాజంపేటలోని ప్రథమ స్థానం గా నిలిచారన్నారు. బైబీసీ విభాగంలో సి తేజస్విని434/400. సి ఈ సి విభాగంలో ఎన్ సంధ్య 500/487 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో రుద్రారెడ్డి 1000కి 978, బైబీసీ విభాగంలో తానియా 1000కి966, సీఈసీ విభాగంలో 1000 కి 934 మార్కులు సాధించి రాజంపేటలోనే ప్రప్రథమంగా నిలిచారన్నారు. విద్యార్థులు అత్యుత్యమ మార్కులు సాధించి తమ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచారన్నారు. మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రీజెన్సీ నలంద విద్యాసంస్థల చైర్మన్ జి ఎన్ నాయుడు అభినందించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని కళాశాలకు అందించిన విద్యార్థులు వారి తల్లి దండ్రులకు, మరియు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తూ తమ కళాశాల ఖ్యాతిని పెంచుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు చొరవ చూపుతామని సీఏ ఓ విజయ చందు అన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన కడప శ్రీ చైతన్య విద్యార్థులు

### -ప్రిన్సిపాల్ బి నాగరాజు



కడప ఏప్రిల్ 12( తరణం విలేకరి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కడప శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి నాగరాజు మాట్లాడుతూ ఎంపీసీలో ఎస్ ఉమర్ ఫరూక్ 470 మార్కులు గాను 464, కే రేణుక 464, మహమ్మద్ సాద్ 463, వెంకట సాయి కృష్ణ 463, శ్రావణ్ శ్రీనివాస్ కుమార్ 462, సఫియా 462, అసిఫా 461,హన్సిక 461, బైపీసీ విభాగంలో440కి గాను హృతికా 435, వసుంధర 434,సునంద 430, ఫరీకా మసురుర్ 430, అనిక అంబీర్ 429, వంటి అత్యుత్తమ మార్పులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో, ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను దీప్తి అపర్ణ 983, దీపిక 980, జై శ్రీ 976, సుజిత 976, స్పందన 973, వంటి అద్భుతమైన ఫలితాలు సాధించారు, బైపిసి విభాగంలో , గీతిక రెడ్డి 983,తన్మై 979, హర్షితా శరన్ 978, శ్రీలక్ష్మి 977, తేజస్వి బ్లస్సి 970 వంటి రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించడంతోపాటు అత్యుత్తమ ఉత్తీర్ణత శాతం సాధించారు. పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకుల సాధన ధ్యేయంగా కృషి చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్ష మార్కులు సాధనలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడం అనేది శ్రీ చైతన్య సంస్థ యొక్క విశిష్ట ప్రణాళిక, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కృషి , ప్రోత్సాహము అని శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్స్ సుష్మ శ్రీ , నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థి విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందిని శ్రీ చైతన్య తిరుపతి డివిజన్ ఏజీఎం బివి ప్రసాద్, డీన్ కేజీ ప్రసాద్, ప్రిన్సిపల్స్ బి .నాగరాజు, విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, అడ్మిన్ ఆఫీసర్లు సి.మనోజ్ కుమార్, వి. మల్లికార్జున స్వామి, వైస్ ప్రిన్సిపల్స్ ఎం .రాజా, వి. శివప్రసాద్ అభినందించారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.